క్లుప్తంగా

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో శనివారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ బీఎల్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద 60 ఎంఎల్‌డీ నీటి శుద్ధీకరణ కేంద్రంలో అంతర్గత నిర్వహణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈక్రమంలో నగరంలోని పలు ప్రాంతాలు పెరుకవాడ, శివనగర్, పుప్పాలగుట్ట, కరీమాబాద్, రంగశాయిపేట, ఉర్సు, శంభునిపేట, ఖిలా వరంగల్, చింతల్, తిమ్మాపూర్, మామునూరు, సింగారం, బొల్లికుంట, భట్టుపల్లి, కడిపికొండ, రాంపేట, రాంపూర్, మడికొండ ప్రాంతాల్లో ఒకరోజు నీటి సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

గణాంకవేత్త జయంతి



కరీమాబాద్: భారత గణాంకవేత్త పీసీ మహాలనోబిస్ 130వ జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలనోబిస్ చిత్రపటానికి వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

9న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

వరంగల్ స్పోర్ట్స్: వరంగల్ యునైటెడ్ అకాడమీస్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన వరంగల్ కొత్తవాడలోని ఇన్నర్‌వీల్ క్లబ్‌లో రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ డైరెక్టర్లు రజనీకాంత్, శివకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 90595 22986, 99123 26401 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

22 ఏళ్ల కల సాకారం

ఖిలా వరంగల్ / కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లేబర్ కాలనీలోని ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీవాసుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎట్టకేలకు కాలనీ ప్రజల 22 ఏళ్ల కల సాకారమైంది. ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సుగమం అయింది. దాంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

హసనపర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన ముచ్చర్లకు చెందిన బోయ కొమురెల్లి అంత్యక్రియల నిమిత్తం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి ఆర్థికసాయం చేశారు. ఈమేరకు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3 వేలను శుక్రవారం అందించారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీధర్, రాజేష్, శ్రవణ్, భూపతిరెడ్డి, అనిల్, శ్రవణ్, ప్రతాప్, సాంబయ్య, రాజయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

ఇద్దరికి డాక్టరేట్ పట్టా



నీర్ల జ్యోత్స్న



సంధ్యారాణి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఇద్దరు పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్లను ప్రకటించింది. పర్ఫామెన్స్ అప్రైజల్ ఇన్ ఇండియన్ పవర్ సెక్టార్ – ఏ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ కట్ల రాజేందర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి నీర్ల జ్యోత్స్నకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. అలాగే, పరఫార్మెన్స్ ఎవల్యుయేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ ఇండియా – ఏ కంపారేటివ్ స్టడీ అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ సత్యవతి పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి పడాల సంధ్యారాణికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు.

రైతు కూలీ సంఘం ఎన్నిక

రామన్నపేట: వరంగల్ చారుబౌళిలోని నోబుల్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యదర్శి ఉప్పలయ్య పర్యవేక్షణలో రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొర్ర ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా ఈర్ల పైడి, సహాయ కార్యదర్శిగా రాంచందర్, ఉపాధ్యక్షులుగా బాల కొమురు, కోశాధికారిగా అశోక్, కమిటీ సభ్యులుగా జి.మొగిలి, బర్ల గౌరయ బోనగిరి సారయ్య, సుక్క వీరన్న, శివరాత్రి కుమార్, ఎక్కతట్ల శోభ, ఎలకంటి కుమారస్వామి, మ్యాకల కొమురమ్మ, జన్ను వెంకన్న, భాషబోయిన అనిత, అందె లక్ష్మీనారాయణ, కల్లెపు అనిత, శివరాం, పూల్‌సింగ్, యాసల ఐలయ్య, చిన్న రాజయ్య, బానోతు రాజు ఎన్నికయ్యారు.

పొంగులేటిని కలిసిన నాయిని

హన్మకొండ చౌరస్తా: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఖమ్మంలోని ఆయన నివాసంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన జనగర్జన సభ సన్నాహక సమావేశంలో నాయిని పాల్గొన్నారు. సమావేశంలో గండ్ర సత్యనారాయణ, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల చేయూత



మడికొండ: నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాత



హసన్‌పర్తి: నోట్ పుస్తకాలు అందజేస్తున్న అతిథులు



కాశిబుగ్గ: పిల్లలకు పుస్తకాలు అందజేస్తున్న దాతలు

మడికొండ: మడికొండలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను దేవర వేణుమాధవ్ పంపిణీ చేశారు. వేణుమాధవ్ తల్లిదండ్రులు అరుణ – రామరాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఏఏఆర్ ఫౌండేషన్ ద్వారా ఎల్‌కేజీ, మొదటి తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ తాను పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసినట్లు వివరించారు. హెచ్ఎం మల్లారెడ్డి, కాసర్ల సతీష్‌రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది కోమల్‌రెడ్డి, మన్నె చంద్రయ్య, రమేష్, రాజేశ్వరి, అరుణ, హైమావతి, యశోద, కమల, రమ, కిషన్, చందు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం..

హసన్‌పర్తి: పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్, రోటరీ క్లబ్ హనుమకొండ క్లబ్ మాజీ అధ్యక్షుడు అంచూరి విజయ్ అన్నారు. హనుమకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మడిపల్లి పాఠశాలలో పది బెంచీలు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడిపల్లి పాఠశాలను రోటరీ క్లబ్ దత్తత తీసుకుని పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఎన్ఆర్ఐ భాస్కర్‌రెడ్డి సహకారంతో చేయూతనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగ రాజిరెడ్డి, ఈశ్వరి, రోటరీ క్లబ్ ప్రతినిధులు రవీంద్రనాథ్, మాడాల సతీష్, కన్నారెడ్డి, గోలి రవికుమార్, మహిపాల్‌రెడ్డి, నరేష్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డాన్‌బాస్కో వీధి బాలలకు నోట్ పుస్తకాలు..

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ శివనగర్‌లోని డాన్‌బాస్కో నవజీవన్ వీధి బాలల పాఠశాల విద్యార్థులకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ సభ్యులు నోట్ పుస్తకాలు, దుస్తులు, బిస్కట్లను శుక్రవారం పంపిణీ చేశారు. అనాథలు, అభాగ్యులకు దాతలు చేయూతనందించాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిషన్ ఫౌండర్, చైర్మన్ సాయి రమేష్, డాక్టర్ రామానుజ స్వామి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనితారెడ్డి, దేవా సాంబమూర్తి, రామ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వీడ్కోలు సన్మానాలు



కేయూ క్యాంపస్: ప్రొఫెసర్ విజయ్‌బాబును సన్మానిస్తున్న పీస్ ఫెస్టివల్ సొసైటీ బాధ్యులు



హన్మకొండ: ఆర్టీసీ అకౌంట్స్ ఆఫీసర్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న అద్దె బస్సుల యజమానులు



రైల్వే చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ (సీటీఐ) కట్టస్వామి దంపతులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



హసన్‌పర్తి: కిట్స్ అధ్యాపకుడు ఈశ్వరయ్యను సన్మానిస్తున్న అధ్యాపకులు, అతిథులు

అనేక ఏళ్ల పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శుక్రవారం సన్మానించారు. కేయూ ప్రొఫెసర్ విజయబాబు, ఆర్టీసీ అకౌంట్స్ ఆఫీసర్ మల్లారెడ్డి, రైల్వే చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కట్టస్వామి, కిట్స్ అధ్యాపకుడు ఈశ్వరయ్యను పలువురు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్

అప్రజాస్వామిక చర్యలతో ఉద్యమాన్ని ఆపలేరు



అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

హన్మకొండ: అక్రమ అరెస్టులు, అప్రజాస్వామిక చర్యలతో ఉద్యమాన్ని, పోరాటాలను ఆపలేరని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యుడు టి.ఉప్పలయ్య అన్నారు. మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ పర్యటన సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు వాంకుడోతు వీరన్నను శుక్రవారం అకారణంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. అనంతరం, పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన వీరన్నకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుక్కమూడి రవీందర్, వల్లెపు రాజు, లింగమూర్తి, కొమురెల్లి, రాజేష్, రాజ్‌దేవ్, రజిత, భాగ్యలక్ష్మి, ఉమా, రమ, లక్ష్మి, సుధాకర్, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట: బ్రాహ్మణ అస్థిత్వ మహాసభల వాల్‌పోస్టర్లను కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో బ్రాహ్మణ సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం పిలుపు మేరకు ఈనెల 9న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో బ్రాహ్మణ గర్జన మహాసభలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాం



దివ్యాంగుడి సమస్య తెలుసుకుంటున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

హన్మకొండ: తాను నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ప్రజలతో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన ప్రతీఒక్కరిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నానని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్ సిగ్గుచేటు

వరంగల్: ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల పర్యటనలను పురస్కరించుకొని వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా ముందస్తుగా అరెస్ట్ చేయడం, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం అత్యంత దుర్మార్గకమైన చర్య అని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటన, మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ జిల్లా పర్యటన, ఇతర జిల్లాల్లో మంత్రుల పర్యటనల సందర్భంగా ఆయా జిల్లాల్లో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో పాలకులు నిర్బంధ విధానాలను అనుసరించడం సిగ్గుచేటని తెలిపారు. ఇలాంటి నిర్బంధ విధానాలు అనుసరిస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు.

నిత్యావసరాల ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన



వరంగల్ చౌరస్తా: నిత్యావసరాల ధరలు పెరగకుండా కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయంటూ సిటీ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఈమేరకు వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగోని స్వప్న నేతృత్వంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేణిగుంట్ల శివ, కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, కురుమిళ్ల సంపత్, ఎండీ.సాజిద్, బండి సుధాకర్, ఎర్రం కమల్, పోలెపాక విశాల్ బాబు, పుష్ప, అయిత అరుణ్, పుష్పలత, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అభినందన



హన్మకొండ: ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులను ఆర్టీసీ వరంగల్ –1 డిపోలో అధికారులు సన్మానించారు. అధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, డ్రైవర్లు, బస్సులను కండీషన్ ఉంచడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన ఉద్యోగులను కండక్టర్లు ఎం.రవీందర్, డి.సంపత్, టి.రమేష్, వి.అశోక్, డి.రవి, కె.కమలాకర్, డ్రైవర్లు ఎం.యాదగిరి, ఎం.శ్రీనివాస్, ఎ.రాజు, శ్రామిక్ నాగరాజు, మెకానిక్ రాజమౌళిలను డిపో మేనేజర్ పి.శ్రీనివాస్ శుక్రవారం అభినందించి, నగదు బహుమతి అందజేశారు.

గీత కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన గీత కార్మికుడు గీసగోని మోహన్.. గతేడాది తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. దాంతో జీవనోపాధి కోల్పోయి ఇంటికే పరిమితమయ్యాడు. ఈక్రమంలో ఎక్సైజ్ శాఖ నుంచి మంజూరైన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మోహన్‌కు ఖిలా వరంగల్ మండల ఎక్సైజ్‌శాఖ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సొసైటీ కరీమాబాద్ చైర్మన్ మండ వెంకన్న, భాస్కర్, సుమన్, పాలకుర్తి శ్రీనివాస్, కత్తి ఎల్లగౌడ్, చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు కొవ్వొత్తులతో నివాళి



కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తూ.. ర్యాలీ తీస్తూ..

కేయూ క్యాంపస్: ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతికి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఐక్య కార్యాచరణ కమిటీ, ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కేయూ క్రాస్‌రోడ్డు వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజుగౌడ్, కేయూ జేఏసీ నాయకులు డాక్టర్ సాదు రాజేష్, బాధ్యులు ఫిరోజ్‌పాషా, కొమురయ్య, మోటి చిరంజీవి, శరత్‌చంద్ర, జెట్టి రాజేందర్, అరూరి రంజిత్, కొనకటి ప్రశాంత్, సురేష్, సుధాకర్, తుపాకుల రవి, విజయకుమార్, రమేష్, సురేష్, సునీల్‌నాయక్, అభి తదితరులు పాల్గొన్నారు. అలాగే, సాయిచంద్ అకాల మరణంపై ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు కాశినాథ్, అభిరామ్, రవీందర్, శ్రీనివాస్, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

వరంగల్: కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని పీసీసీ నాయకుడు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి హెచ్చరించారు. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ రామును శుక్రవారం కలిసి సమస్యలపై చర్చించారు.

నేత్రాల సేకరణ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన బోయ కొమురెల్లి (55) మృతదేహం నుంచి నేత్రాలను తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్, గాయత్రి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల, ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య సిబ్బంది శుక్రవారం సేకరించారు.

చర్చి భూముల కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

నయీంనగర్: హనుమకొండ మిషన్ హాస్పిటల్‌కు సంబంధించిన భూమిని ఆక్రమించుకున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అడిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చీస్ (పీఏబీసీ) మంద సురేందర్ బాబు కోరారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొందరు కబ్జాదారులు చర్చి స్థలాన్ని ఆక్రమించి కోర్టు తీర్పులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు.

సమాచార హక్కు చట్టంతో మేలు

హన్మకొండ: సమాచార హక్కు చట్టాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరు కరుణాకర్ అన్నారు. హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ –2 డిపోలో సమాచార హక్కు చట్టంపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. సమాచార హక్కు చట్టంపై సందేహాల నివృత్తికి శనివారం సాయంత్రం 5నుంచి 7గంటల వరకు 80080 60075 నంబర్‌కు వాట్సప్ చేయాలని తెలిపారు.

సందేశాత్మక కథనాలు అందించాలి

కాజీపేట అర్బన్: సమాజానికి మేలు చేసే సందేశాత్మక కథనాలను రెడ్ ఎఫ్ఎం ప్రసారం చేయాలని కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ సూచించారు. నిట్ ప్రాంతంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రెడ్ ఎఫ్ఎం 93.5 వరంగల్ 15వ వార్షికోత్సవాన్ని సుందర్‌రాజ్‌యాదవ్ ప్రారంభించారు.

అమలుకాని రాష్ట్ర విభజన హామీలు

మడికొండ: రాష్ట్ర విభజన హామీలు ఎందుకు అమలు చేయడం లేదో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. పార్టీ నాయకుడు మాలోతు శంకర్ అధ్యక్షతన మడికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కాశిబుగ్గ: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. 18వ డివిజన్‌లో శుక్రవారం పర్యటించారు. టీఆర్‌టీకాలనీలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బీజేపీతో పర్యాటకంగా అభివృద్ధి

ఖిలా వరంగల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఖిలా వరంగల్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మరింతగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు. మహాజన్ సంపర్ అభియాన్‌లో భాగంగా వరంగల్ 38వ డివిజన్ ఖిలా వరంగల్ మధ్య, పడమర కోటలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 9ఏళ్ల పరిపాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం

నయీంనగర్: తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులకు కనీసం అధికార లాంఛనాలతో దహన సంస్కారాలు కూడా చేయకుండా బహుజనుల ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ దెబ్బతీస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షుడు మంద శ్యామ్‌సుందర్, శనిగరపు రాజు, రాష్ట్ర నాయకుడు బొట్ల కార్తీక్ విమర్శించారు.

కేయూలో కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 13 యూనివర్సిటీలోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద శుక్రవారం ధర్నా చేశారు.

గోపాలపురం చెరువుకు హద్దులు నిర్ధారించాలి

హసన్‌పర్తి: గోపాలపురం చెరువుకు హద్దులు నిర్ధారించాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. చెరువును శుక్రవారం సందర్శించి అక్రమ నిర్మాణాలను పరిశీలించారు.